


# నవభూమి

## జిల్లా అనుబంధం

27 మార్చి,2024 గురువారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in


# ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 26 నవభూమి ప్రతినిధి-** ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు
గతంలో వామన్ రావు దంపతులను నరికిచంపారని.. అయితే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత సర్కార్ హయాంలో దిశ ఘటన జరిగిందన్నారు. 2020 దేశంలో మహిళలపై జరిగిన ఘటనపై నాలుగో స్థానంలో తెలంగాణ ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్‌లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో బీఆర్ఎస్ నేతల కొడుకులు ఉన్నారని తెలిసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగకుండా



దురుద్దేశ్యంతో ప్రతిపక్షం ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వార్థం కోసం ప్రభుత్వం మీద.. అభివృద్ధి మీద యాసిడ్ దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రలు మానుకోవాలని.. విజ్ఞతతో మాట్లాడాలని హితవుపలికారు. ప్రతిపక్షాలకు సామాజిక బాధ్యత లేదా అని ప్రశ్నించారు. తెలంగాణను ఆదర్శంగా నిలపాలని చేస్తుంటే.. దురుద్దేశ్యంతో అడ్డుపడుతున్నారన్నారు. ధరల నియంత్రణలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. కడుపునిండా విషం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
కేసీఆర్ కుటుంబంలో ఉండే పోటీ రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వారు కోరుకున్నట్లు ఎన్నికలు రావన్నది గుర్తుంచుకోవాలని తెలిపారు. కేసీఆర్ వచ్చి కలిసినా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతానన్నారు. పద్మారావు , కృష్ణమోహన్ రెడ్డి, యాదయ్య వచ్చి కలిశారని.. మంచిని మంచి అంటాము.. చెడును చెడు అంటామని తెలిపారు. తమను బద్నాం చేస్తే మంచిది కాదన్నారు. ముసుగు తొడుక్కుని వ్యవరించవద్దంటూ హితవుపలికారు. 'మేము వివక్ష చూపము.. ఉత్తుత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేముపెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# అసెంబ్లీ అంటే అదీ!

## ■ మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 25 నవభూమి ప్రతినిధి-** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏది మాట్లాడినా సంచలనమే. ఏం చేసినా ఆసక్తికరమే. ఆయన మీడియా ముందుకు వచ్చారంటే చాలు ఏదో విషయంపై మాట్లాడుతూ నవ్వులు పూయిస్తుంటారు. ఇప్పుడు తాజాగా మల్లారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో.. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది.
పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు



దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి.

ల్లారెడ్డి, వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ

ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. ఈరోజు అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. 'మేము అధికారం కోల్పోయాం మాదేం లేదన్న' అంటూ మల్లారెడ్డి అనడంతో ఇద్దరు నేతల మధ్య నవ్వులు పూశాయి.


సీపీఎం నేతల రామోజీ ఫిల్మ్ సిటీ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత 4


# ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ నేతలు.. కేబినెట్ కూర్పుపై కసరత్తు



**హైదరాబాద్,నవభూమి ప్రతినిధి-** పార్టీ అధిష్టానం పిలుపుతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. మరి కాసేపట్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కానీ.. ఏఐసీసీ నూతన కార్యాలయంలో కానీ పార్టీ అధిష్టానం పెద్దలతో వీరంతా భేటీ కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా కేబినెట్ విస్తరణపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై చర్చించనున్నారు.
సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సైతం హాజరు కానున్నారు. ఇక ఈ ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉన్నారు.
మరోవైపు.. రేవంత్ కేబినెట్‌లో ఆరుగురికి మంత్రి పదవులు కట్టబెట్టేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తి చేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. ఆ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ఢిల్లీకి పిలిపించారనే చర్చ సాగుతోంది.
ఇంకోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆ యా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. అదే విధంగా నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం వీరంతా ఈ రోజు రాత్రి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చలో వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం



**హైదరాబాద్, మార్చి 25 నవభూమి ప్రతినిధి-** విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో ఇవాళ(మంగళవారం) చర్చ జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం ఇచ్చారు. గత ఏడెనిమిదేళ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని..ఇది మంచి పరిణామం కాదని చెప్పారు. 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని అన్నారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకొంటున్నారని చెప్పారు. స్కూళ్లు మంజూరు చేయడం మంచిదే.. కానీ వసతులు కూడా కల్పించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతూ పాఠశాలలకు పంపించే పరిస్థితి ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గర ఉన్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. అన్ని స్కూళ్లలో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించామని అన్నారు. విశాల తరగతి గదులు, ల్యాబులు, తాగునీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ టీచర్లంతా మెరిటోరియస్.. వారు తాము పనిచేసే విద్యా సంస్థలను ఓన్ చేసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 11 వేలకు పైగా టీచర్లను భర్తీ చేశామని ఉద్ఘాటించారు. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తుచేశారు. కొత్త కోర్సులను పరిచయం చేశామని తెలిపారు. పిల్లల పాఠశాలల పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీలు ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు.

# 29న నాగారం తైబజార్ వేలంపాట : కమిషనర్ భాస్కర్ రెడ్డి



**నాగారం,మార్చి26,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి తైబజార్ బహిరంగ వేలం పాటను ఈ నెల 29 శనివారం రోజున మధ్యాహ్నం 12.30 గంటలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2 లక్షల రూపాయలతో నాగారం మున్సిపల్ కమిషనర్ పేరున డి.డి లేదా నగదు తీసి తేది:29-03-2025 న శనివారం ఉదయం 11.30 గంటలలోపు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించి వేలంలో పాల్గొనవలసిందిగా నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కోరారు

# శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన మున్నూరు కాపు రాష్ట్ర మహిళా నాయకురాలు శీలం మమత



**కూకట్‌పల్లి, మార్చి 26, (నవభూమి ప్రతినిధి) :** వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ లో గల శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయాన్ని మున్నూరు కాపు రాష్ట్ర మహిళా నాయకురాలు శీలం మమత బాలకృష్ణ, దానబోయిన మాధవి నర్సింగ్ లు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామి వారి ఆశీర్వాదం పోందారు. ఈ సందర్భంగా శీలం మమత వారి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదానం సత్రం ఉపాధ్యక్షులు చింతపంటి భూమయ్య పటేల్, మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు పటేల్ వారి సూచనల మేరకు తెల్ల హరికృష్ణ పటేల్, పరికి నిరంజన్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ సమావేశానికి వచ్చిన మహిళ నాయకురాలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ రేపు మే నెలలో పెరేడ్ గ్రౌండ్ మైదానంలో జరగబోయే సింహ గర్జన కార్యక్రమానికి మహిళా నాయకురాలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా మీరు కార్యాచరణలను రూపొందించుకోవాలన్నారు. మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము మీకు చేయడానికి సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ డివిజన్ లో ఉన్న మన మున్నూరు కాపు ముఖ్య మహిళా నాయకురాలు, నాయకులు అందరూ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు.

# ఆస్తిపన్నులో 90% వడ్డీ మాఫీ స్కీమ్‌ను సద్వినియోగం పర్చుకోవాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** ఆస్తి పన్ను బకాయిలపై విధించబడిన వడ్డీలో 90% మాఫీ చేస్తూ, ఆస్తి పన్ను బకాయిదారులందరికీ వెసులుబాటు కల్పిస్తూ, అన్ని మున్సిపాలిటీలలో ఈ అవకాశం వర్తించేలా ఓటిఎస్ స్వ వన్ టైమ్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశం 31.03.2025 వరకు మాత్రమే అమలులో ఉంటుంది.

ఆస్తి పన్ను బకాయిలు ఉన్నవారందరు మొత్తం ఆస్తి పన్నులు వెంటనే చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచిస్తూ మరియు ఇదివరకే బకాయి ఆస్తి పనులు వడ్డీతో సహా చెల్లించిన వారికి బకాయి వడ్డీ పై 90% మాఫీ చేయబడిన అమౌంటు రాబోయే ఆర్థిక సంవత్సరానికి అడ్వాన్స్ టాక్స్ కింద సర్దుబాటు చేయడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ వేంకటేశ్వర నాయక్ గారు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి

■ దయ వృద్ధాశ్రమంలో నిర్వహణ






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** 26 మార్చి దయావృద్ధ ఆశ్రమంలో మాజీ ఎంపీ స్వర్గీయ బొమ్మగాని ధర్మ బిక్షం 17వ వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము పలువురు నాయకులు చిత్రపటానికి పూలమాలలతో సత్కరించారు, ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులను శాలువాతో సత్కరించారు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించనైనది అని తెలియజేశారు పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గొప్ప మహోన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం కులవృత్తి కోసం అనేక పోరాటాలు చేసి ప్రభుత్వం ద్వారా అందే విధంగా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అతని స్ఫూర్తితో ముందుకు సాగాలని సంకల్పంతో దయా వృద్ధాప్య ఓల్డ్ ఏజ్ హోం ను సేవాభావంగా నడిపిస్తున్నామని మానస తెలియజేశారు వివేరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ ఎం ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ వృద్ధులకు తగిన సౌకర్యాలతో వైద్య సదుపాయాలు, అందుబాటులో ఉండే ఆశ్రమం పరిశుభ్రతతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంటుంది ఆహారపు నియమ నిబంధనలను పాటిస్తూ మంచి భోజనం సౌకర్యాన్ని కల్పిస్తున్న మా వృద్ధ ఆశ్రమం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొమ్మగాని ప్రభాకర్ హైకోర్టు అడ్వకేట్, అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం, సుంకరి మల్లేష్ గౌడ్, నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, పల్లె రవికుమార్ గౌడ్ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్, నాగరాజు గౌడ్ హయత్ నగర్ సిఐ వీరభద్రం గౌడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వృద్ధ ఆశ్రమ వృద్ధులు వివేరా హాస్పిటల్ జనరల్ మేనేజర్ నక్క రంజిత్ గౌడ్, బొమ్మగాని ప్రభాకర్ గౌడ్ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్ బంధుమిత్రులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణలో జరిగిన లోపాలపై రౌండ్ టేబుల్ సమావేశం





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మార్చి 26 :** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్ లో మాల స్టూడెంట్ జేఏసీ అధ్యక్షుడు మాదాసు రాహుల్ ఆధ్వర్యంలో" జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ లో తప్పులు మరియు ఎస్సీ వర్గీకరణ జరిగిన తీరుల లోపాలు "అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటుచేసిన ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ మొత్తం తప్పుల తడకగా మరియు ఎలాంటి సైంటిఫిక్ డాటా లేకుండా సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ని ఎక్కడ పాటించకుండా ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా ఒక వర్గానికి మేలు చేసే విధంగా ఈ రిపోర్టును తయారుచేసి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము హెచ్చరిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం నీ ప్రభుత్వంలోకి తీసుకురావడానికి బాధ్యత తీసుకున్న మాల సామాజిక వర్గాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచి మాల సామాజిక వర్గ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్ల విధానాన్ని చేసిన తీరు చాలా హాస్యాస్పదంగా మరియు మాలలను నష్టపరిచే విధంగా కావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మాలలపై చేస్తుందని చెప్తూ కచ్చితంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏకసభ్య కమిషన్ రిపోర్టును పున పరిశీలన చేసి అలాగే వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాం కార్యక్రమంలో




మందాల భాస్కర్ గారు పాల్గొని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాల జాతి నష్టపరిచే విధంగా చ ం ృ ల ం మానుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అందరూ ఏకమై కలిసికట్టుగా రాబోవు రోజులలో ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో మాలలు అభివృద్ధి చెందే కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మామిడి నారాయణ గారు, సీనియర్ అడ్వకేట్ పి రత్నం గారు , ప్రొఫెసర్లు సౌద సవీన్ ,మాయాదేవి, నమ్రత గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెంకటేశ్వర్లు, ఉదయ్ ,నాన్ టీచింగ్ స్టాఫ్ అభిలాష్ ,తెలంగాణ మాలల ఐక్యవేదిక ప్రెసిడెంట్ బేర బాలకిషన్ గారు, తెలంగాణ మాల మహానాడు ప్రెసిడెంట్ గోపూజ రమేష్ , విద్యార్థి నాయకులు వీరస్వామి,నామ సైదులు, రాజు, దాసరి రవి, ప్రవీణ్, దిలీప్ తదితరులు పాల్గొనీ మాట్లాడడం జరిగింది

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం







**కుత్బుల్లాపూర్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** రోజున కె ఎస్ ఆర్ ముఖ్య అనుచరుడు మన్నే మహేష్ యాదవ్ శ్రీవీణ దంపతుల గృహమునందు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కె ఎస్ ఆర్ అభిమానులు సన్నిహితులు విచ్చేసి కళ్యాణం ధరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈరోజు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీయా బేగం 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బిక్కన్ షా ఈద్ ముబారక్ రంజాన్ తోఫా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కె ఎస్ ఆర్ వారి దంపతులకు రంజాన్ తోఫా శుభాకాంక్షలు తెలియజేశారు

# వివేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ

## సేవా భావమే ముఖ్య ఉద్దేశం : రంజిత్

ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి



మార్చి నుండి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తు న్నామని నక్క రంజిత్ గౌడ్ తెలియజేశారు ఎం ఉపేందర్ గౌడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ మాట్లాడుతూ హయత్ నగర్,, కెప్టెన్ కుక్ వెనుక, వివేరా హాస్పిటల్లో ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాము, ముఖ్యంగా జనరల్, చెకప్, బ్లడ్ ప్రెజర్ జి ఆర్ బి ఎస్ మొదలగు టెస్టులను ఉచితంగా నిర్వహిస్తున్నాము, ఈ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని, కోరుచున్నాను, పేద నిరుపేద మధ్యతరగతి ఉన్నత వర్గాల వారికి అందరికీ అందుబాటులో ఉండే వైద్య సదుపాయం మా వద్ద కలదు హాస్పిటల్ ప్రత్యేకత పేషంట్ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం మా ప్రత్యేకతలు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలుగజేసాము అని తెలియజేశారు

# ఆల్వాల్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**ఆల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 26:** ఓల్డ్ ఆల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము యొక్క హుండీలు దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి కే.మోహన్ రెడ్డి సమక్షం లో గురువారం హుండీ లెక్కించారు. లెక్కించగా 54 రోజులకు గాను రూపాయలు . 1,25,617 ల ఆదాయం రావడం జరిగినది. ఇట్టి హుండీల లెక్కింపు నందు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సయించేర్, కార్యనిర్వాహణాధికారి యం.వీరేశం అల్వాల్ జేఏసీ నాయకులు పి.సురేందర్ రెడ్డి, భక్తులు బి.వి. రాంచందర్ రావు, బి.యన్. శివరామ క్రిష్ణ, నాగేష్, శ్రీవాణి, చంద్రమణి, నిర్మలా రెడ్డి, కవిత, రోజా, హేమావతి, రవిచంద్ర, యశ్వంత్, మోహన్ రావు, శివరాణి, విజయ భారతి, శిరీష, పద్మావతి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది

**కుత్బుల్లాపూర్- మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ లో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులను కలిసి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధ జిహెచ్ఎంసి అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు,ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,రాజేశ్వర్ షేటు,శంకరయ్యాషేటు,కె.శంకరయ్య,బాలరాజు,శివ శంకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,జాన్,రాకేశ్,ప్రభాకర్ రెడ్డి,132 బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,ప్రసాద్ శర్మ,పాపయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే సమాజంలో తనదైన పాత్రను పోషించగలదు

- రానున్న కాలమంతా 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' యుగమే
- పోటీ ప్రపంచంలో అత్యాధునికంగా వస్తున్నటువంటి టెక్నాలజీలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి
- జెఎన్‌టియుహెచ్‌లో స్ఫూర్తి 2025, ఈసీఈ విభాగం ఫెస్ట్ కార్యక్రమం ప్రారంభం





**కూకట్‌పల్లి, మార్చి 26, (నవభూమి ప్రతినిధి) :** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే సమాజంలో తనదైన పాత్రను పోషించగలదని భరత్ నీడికొండ, ఖాజా మహమ్మద్, శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్ఫూర్తి 2025, ఈసీఈ విభాగానికి సంబంధించిన ఫెస్ట్ కార్యక్రమాలలో భాగంగా రెండు రోజుల వర్క్ షాప్ ను ఐఓటి విత్ మిషన్ లెర్నింగ్ అనే టైటిల్ తో నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను భరత్ నీడికొండ, ఖాజా మహమ్మద్, శ్రీనివాస్, ఈసీఐ డిపార్ట్మెంట్ విభాగాధిపతి రజిని, సీనియర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి లు హాజరయి ప్రారంభించారు. హైదరాబాద్ లోనీ వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి దాదాపుగా 400 మంది విద్యార్థులు ఈ వర్క్ షాప్ కి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలమంతా కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగమే అని అన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కేవలం వందలాది మంది మనుషులు చేయగలిగేటువంటి పనులను సైతం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునికమైన టెక్నాలజీలను వాడి కేవలం ఒక మనిషి 100 మంది చేసే కార్యాలను పూర్తి చేయగలరని అన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమాజంలో అనేక సంవత్సరాలుగా నానాటికి పేరుకుపోతున్న సమస్యలకు పరిష్కారాలను వెతికే విధంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ పోటీ ప్రపంచంలో అత్యాధునికంగా ముందుకు వస్తున్నటువంటి ఈ టెక్నాలజీలను విద్యార్థులు అందిపుచ్చుకొని తమదైన శైలిలో వాటిని మంచి మార్గంలో సద్వినియోగపరుచుకొని తమదైన పాత్రను సమాజ నిర్మాణంలో పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి 2025 నిర్వాహకులు అర్జున్, అనీష్, ప్రసన్న, గాయత్రీ ,అరవింద్, విజ్ఞత, సాహితీ, హీరవర్ధన్, వేద శ్రీ, సాయికుమార్, వర్ష, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల శ్రమ దోపిడిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

- దయనీయంగా మారిన వలస కార్మికుల బతుకులపై పోరాడతాం
- సేఫ్టీ లేని కార్మికుల జీవితాలు గాల్లో ప్రాణాలుగా మారాయి
- ఏప్రిల్ 21, 22 తేదీల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి
- రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపు

**రాజేంద్రనగర్ నవభూమి మార్చి 26-** వలస కార్మికుల శ్రమ దోపిడి పై ప్రభుత్వాలు దృష్టి సారించాలని, సేఫ్టీ లేని కార్మికుల జీవితాలు గాల్లో ప్రాణాలుగా మారాయని అందుకే కార్మికులందరి న్యాయమైన హక్కుల కోసం ఏప్రిల్ 21 22 తేదీల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని బుధవారం హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశంలో మహాసభల సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 .22 తేదీలలో శంషాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు తెలిపారు.రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.వలస కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద, బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపెనీల యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి ఎక్కువ పని గంటలు చేస్తున్నారని ఏమాత్రం సేఫ్టీ లేకుండా వారితో పని చేయించి ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అంగవైకల్యం చెందిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే యాజమాన్యాలు గుత్తేదారులు కలిసి వారి సొంత గ్రామాలకు తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు.వలస కార్మికుల బ్రతుకులు దయనీయంగా ఉన్నాయని వారి సమస్యల మీద రాబోయే కాలంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.లేబర్ అడ్డా దగ్గర మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళా కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లాలోని లేబర్ గడ్డల దగ్గర బాత్రూంలు నిర్మించాలని షెడ్డుల నిర్మాణాలు చేపట్టాలని అన్నపూర్ణ పథకం ద్వారా ఐదు రూపాయల భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే కాలంలో సంగతిట పరంగా కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.రాష్ట్ర మహాసభల మొదటి రోజు ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్రగిరి జిల్లా నాయకుడు అన్యపు ప్రభు పాల్గొన్నారు



## గుండ్లపోచంపల్లి శ్రీ మాత హార్డ్ వేర్ షాప్‌లో చోరీ






**మేడ్చల్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మునిసిపల్ పరిధిలో శ్రీ మతాశ్రీ హార్డ్ వేర్ దుకాణంలో గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తి చోరీ. దొంగతనం దృశ్యాలు సి.సి కెమెరా లో నమోదు అయ్యాయి. దుకాణం యజమాని తెలిపిన ప్రకారం దాదాపు రూ.30 వేల నగదు,రూ.25 వేల విలువ గల ఫోన్ ట్యాబ్ చోరీ. పేట్ బషీరాబాద్ పి.యస్‌లో ఫిర్యాదు చేసిన దుకాణం యజమాని, ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పేట్ బషీరాబాద్ పోలీసులు

## ఆపద్బాంధవుడు ప్రభుత్వ విప్ వివేకానంద్ : బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** గాజుల్సమ్మ భర్త బాసప్ప (36), రంగారెడ్డి నగర్ ప్రాంతానికిట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (48) లు గత రెండు రోజుల క్రితం వారి ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (2,00,000/-), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (2,00,000/-)లకు ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, నిరుపేదల ఆరోగ్య బాగోగులకైచలించేమానాయకులుబిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేదల అరోగ్యపరిస్థితిపై ఎప్పుడూ ముందుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, బాలయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, సుధాకర్, అఖిల్, రాజు, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## ఇన్నర్ రింగ్ రోడ్డుకు అంటే అటవీ శాఖ అనుమతులు వెంటనే ఇవ్వాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ 2025-26 బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ లో అటవీశాఖ అనుమతుల ఆలస్యంతో మందకోడిగా కొనసాగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్డుపనులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే లేవనెత్తిన సమస్యలపై మంత్రి కొండా సురేఖ సమాధానమిస్తూ అటవీ శాఖ నుండి త్వరతగినగా అనుమతులను ఇప్పించి ఇన్నర్ రింగ్ రోడ్ పనులను పూర్తి చేస్తామని అసెంబ్లీ వేదికగా తెలిపారు..

## సీపీఎం నేతల రామోజీ ఫిల్మ్ సిటీ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత

- పోలీసులు నేతల మధ్య వాగ్వివాదం
- జాన్ వెస్లీ సహా నేతల అరెస్టు
- పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే - జాన్ వెస్లీ










**ఇబ్రహీంపట్నం, మార్చి 26 (నవభూమి ప్రతినిధి):** సీపీఎం నేతల రామోజీ ఫిల్మ్ సిటీ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత 2007లో నిరుపేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను కబ్జా చెరువు నుండి విడిపించి పేదలకు అంది ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రామోజీ ఫిలిం సిటీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్నం రామోజీ ఫిలిం సిటీ వద్దకు సీపీఎం నేతలు చేరుకోవడంతో లోనికి వెళ్లకుండా పోలీసులు, ఫిలిం సిటీ సెక్యూరిటీ అడ్డుకున్నారు. గేట్లను తోసుకుంటూ పేదల ఇండ్ల స్థలాల వద్దకు సీపీఎం నేతలు, నాలుగు గ్రామాల ప్రజలతో కలిసి వెళ్ళారు. అప్పటికే రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు, సీపీఎం నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకుండా సీపీఎం నేతలను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్కు తరలించారు. నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న సమయంలోనూ పేదలు, సీపీఎం నాయకులు పోలీసు వాహనాలకు అడుగడుగునా అడ్డుకున్నారు. రాళ్ళు, కట్టెలతో పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసు బలగాలు వారిని తప్పించుకుంటూ తమ వాహనాల్లో సీపీఎం నేతలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీపీఎం ఫిల్మ్ సిటీ ముట్టడిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నాయకులు సామెలు, బుగ్గరాములు, కందుకూరు జగన్, జగదీష్, పీ జగన్, ఎల్లేష్, రాయాపోల్, నాగన్ పల్లి, పొల్కంపల్లి గ్రామాల ప్రజలు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

**పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే - జాన్ వెస్లీ**

2007లో అప్పటి ప్రభుత్వం నాగన్‌పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూరు గ్రామాల పేదలకు ఇండ్ల స్థలాలని కేటాయించినదని, ఆ స్థలాలను పేదలకు ఇవ్వాల్సిందే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. 189, 203 సర్వే నంబరులో 18 ఏకరాల్లో 700 మందికి ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. కానీ, ఆ భూముల్లోకి వెళ్లకుండా రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం అడ్డుకుంటున్నదని ఆరోపించారు. పేదలు ఇండ్లు నిర్మించుకుంటామంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు రామోజీ ఫిలింసిటీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ.. పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని శక్తులు అడ్డుకున్నా, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినా, కేసులు నమోదుచేసినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మునుముందు మరిన్ని పోరాటాలు నిర్వహించి పేదల ఇండ్ల స్థలాలు సాధించుకుంటామని తెలిపారు

## మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలో కొనసాగుతున్న దీక్షలు

- హైడ్రా అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలన









**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 26:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ మచ్చ బొల్లారం సర్వేశ్ గుట్ట వద్ద ఉన్న హిందూ స్మశాన వాటిక లో చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగించాలని చేస్తున్న నిరాహార దీక్ష 11వ రోజుకు చేరింది. ఇది అంశాన్ని మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ హైడ్రా కమిషన్కు ఫిర్యాదు చేయడంతో హైడ్రాధికారులు గురువారం సంఘటన స్థలాన్ని సందర్శించారు . విచారణ లో భాగంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు, అల్వాల్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు . స్థానికులతో చర్చించిన హైడ్రా అధికారి ఆదిత్య గౌడ్ సిబ్బంది, అల్వాల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు . హిందూ స్మశాన వాటికలో ఎప్పటినుండి చెత్త వేస్తున్నారు , సంబంధిత స్థలం ఎవరిది, అనే అంశాల రికార్డులను, రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో 30 కాలనీలా జేఏసీ నాయకులు సుధాకర్ పడాల ఉదయ్ ప్రకాష్ కవిత అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి డోలి రమేష్ అనిల్ కిషోర్ గౌడ్ పరమేష్ పవన్ చరణ్ గిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు ఉదయ ప్రకాష్ -అధ్యక్షులు జేఏసీ సుధాకర్ పడాల -ప్రధాన కార్యదర్శి,

వీరేందర్రావు, తోట అమరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దయాసాగర్ రావు, కనకయ్య, పుష్పవతి 50 కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు

# పెద్దదామెర చెరువు నుంచి వచ్చే కట్టు కాలువ చుట్టు కబ్జాలు - నిర్మాణాలు

### పట్టించుకోని ఇరిగేషన్ - రెవెన్యూ అధికారులు






**కుత్బుల్లాపూర్ -మార్చి26: (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ గ్రామంలో ని పెద్ద దామెర నుంచి వచ్చే కట్టుకాలువా చుట్టు అక్రమ నిర్మాణాలు చేపట్టడం తో కనుమరుగై ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామంలో ఇరిగేషన్- రెవెన్యూ అధికారులు నిరక్ష్యం మూలంగా కాలువ చుట్టు నిర్మాణాలు చేస్తున్న అధికారులు మాత్రం ఇటు వైపు చూసిన దాఖాలాలు లేవు.ఇప్పికైనా అధికారులు స్పందించి కట్టుకాలువ చుట్టు జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలనీ డిమాండ్ చేస్తున్నారు.

# సర్వే నెంబర్ 79లో ఓ వైపు నిర్మాణాలు - మరో వైపు కూల్చివేతలు

### కూల్చినా చోటు మళ్ళీ నిర్మాణాలు



**కుత్బుల్లాపూర్ -మార్చి: (నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు అలక్ష్యం - సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని వేల కోట్ల రూపాయల భూములు అధికారులు నిర్లక్ష్య ంగా కబ్జా కు గురైనా విషయం తెలిసిందే. గాజులు రామాపురం పరిధిలోని సర్వే నెంబర్ 79లో గత యోడాది రెవెన్యూ అధికారులు కూల్చివేయగా, తాజా గా కాంగ్రెస్ పార్టీ నాయకులు అండదండలతో భూబకాసురు లు అందులోనే నిర్మాణాలు చేశారు. ఫిర్యాదు రావడంతో ఆర్ఐ తుతుమంత్రగా కూల్చివేసివేళ్లగా, ఈరోజు కూల్చిన చోటు మళ్ళీ నిర్మాణాలు చేశారు.రెవెన్యూ అధికారులు అంటే భయంలేకుండా పోయింది. కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం అవినీతికి చిరునామాగా మారిన విషయం తెలిసిందే. రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే, అధికారులు ఎవ్వరి దారి వారిదే, కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం లో ఎంఆర్ ఓ సేలవుపై వేళ్లి పత్తా లేడు.దీని ఆసరాగా చేసుకుని భూబకాసురు ఆడిందే ఆంటీ పాడిందే పాటగా తయారైంది. కుత్బుల్లాపూర్ రెవెన్యూపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు




## నవోదయ ఫలితాల్లో సత్తా చాటిన

# యూనివర్సల్ కోచింగ్ విద్యార్థులు

- ఫలితాల్లో 14 మంది విద్యార్థులు ఉచిత విద్యకు అర్హత
- విద్యార్థులు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి
- గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్
- యూనివర్సల్ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి వెల్లువెత్తుతున్న అభినందనలు




**ఇబ్రహీంపట్నం, మార్చి 26 (నవభూమి ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ను కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీట్లు పొందిన విద్యార్థులు కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అద్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని, వివరాలకు 6302224279, 8885481117 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న

# అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి



**పాల్వంచ మార్చి 26 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణ పరిధి లోని అయ్యప్ప నగర్ లోగల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తా చాటాలని కొత్వాల అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే న న్నారు. తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఈ సమావేశం లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్, మిరియాల కమలాకర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమర్రాజు విజయ్, డిష్ నాగేశ్వరరావు, సామా వెంకట రెడ్డి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మస్నా శ్రీనివాస్, బాషా, డప్పు రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, మధు, షఫి, గణేష్, కొత్తపల్లి రవి, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి, డ్రైనేజీ , ఎలక్ట్రికల్ పోల్ సమస్యలు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ దృష్టికి..





**జగద్గిరిగుట్ట - మార్చి26: (నవభూమి ప్రతినిధి)** విజన్ సోమయ్య నగర్ ప్రజలు ఈరోజు మంచినీటి, డ్రైనేజీ , ఎలక్ట్రికల్ పోల్ సమస్య లను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ గారికి తెలియజేయడం జరిగింది. కార్పొరేటర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి సోమయ్య నగర్ ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్వర్క్ ఇన్స్పెక్టర్ రిజ్వాన్ డివిజన్ యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్ సోమయ్య నగర్ ప్రజలు నరేష్, సురేష్, రవి, తిరుమలేష్, సంగమ్మ, రమణమ్మ, నాగమణి, రాణి, యాదమ్మ, పాతమ్మ, కీర్తన, లింగమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ -మార్చి 26: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..రానున్న రోజులలో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు

## గాజుల రామారంలో పట్టపగలు క్వారీలు పుడ్చుతున్న కబ్జాదారులు- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 26:(నవభూమి ప్రతినిధి)** అక్రమంగా బండ రాళ్లను బయటి నుండి తీసుకోని వచ్చి క్వారీలను పుడుచుతున్నారని హైడ్రా,పోలీస్ అధికారులు టిప్పర్లను పట్టుకొని సీజ్ చేస్తే ఎలాంటి భయం లేకుండా తిరిగి మళ్ళీ గత వారం రోజుల నుండి ఎంఆర్ఓ కార్యాలయం ఎదురుగా నుండే రోజు టిప్పర్లు నడుస్తూన్నాయిని,గతంలో కేసులు నమోదు చేసినప్పటికి అలాగే నడపడం చూస్తుంటే కబ్జాదారులు ఎంతగా చట్టానికి భయపడకుండా ఉన్నారో అర్థం అవుతుందని, ఇప్పటికైన అధికారులు తుతుమంత్రంగా కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్,స్థానికులు డిమాండ్ చేసారు.





# సమారిటన్ స్కూల్

## గ్రాడ్యుయేషన్ డే వేడుకలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన



**హైదరాబాద్, మార్చి 25, 2025 (నవభూమి ప్రతినిధి :** సమారిటన్ స్కూల్ ప్రీ-ప్రైమరీ 2 (%ప్రా%2) మరియు 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ లయన్ గ్రీన్ అంబాసిడర్ కొమట్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు, చైర్మన్ లక్ష్మా రెడ్డి గారు, మరియు డీన్ నాగేశ్వర రావు గారు హాజరై, విద్యార్థులను అభినందించారు, వారిని ప్రేరేపించి, మెచ్చుకోలు తెలిపారు.

ఈ వేడుక విద్యార్థుల కళా ప్రదర్శనలతో, హృదయాన్ని హత్తుకునే ప్రసంగాలతో, మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కూడిన ప్రత్యేక సమాగమంతో మరింత ప్రతిష్ఠాత్మకంగా మారింది. చిన్నారులు విద్యా జీవితంలో మరో కీలక మైలురాయిని దాటి, ఉన్నత స్థాయికి చేరుకుంటుండటాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగిపోయారు.

**గౌరవ అతిథుల సందేశం**

డాక్టర్ కొమట్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి మరియు సృజనాత్మకత పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. నైతిక విలువలు, మానవీయత, మరియు విద్యతో ముందుకు సాగితే మాత్రమే సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుకోగలరని ఆయన స్పష్టం చేశారు. విద్య అనేది మార్కులకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శిగా నిలవాలనే విషయాన్ని ఆయన వివరించారు.

చైర్మన్ లక్ష్మా రెడ్డి గారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సమర్థమైన నాయకులు, ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కనీస లక్ష్యాల కోసం కాకుండా, ఉన్నతమైన ఆశయాలను సిద్ధించాలనే తపన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

డీన్ నాగేశ్వర రావు గారు విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, విద్య అనేది జీవితాంతం సాగించాల్సిన ప్రయాణమని, నిరంతరంగా విద్యను అలవర్చుకోవడమే వ్యక్తిగత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

**అణువణువూ సంతోషంగా మారిన ప్రత్యేక ఘట్టం**

విద్యార్థులు గ్రాడ్యుయేషన్ గౌన్, క్యాప్ ధరించి వేదికపై నడిచిన సమయంలో తల్లిదండ్రుల గుండెల్లో గర్వభావనలు వెల్లివిరిశాయి. పిల్లలు నడుస్తున్న ప్రతి అడుగూ తల్లిదండ్రులకు కన్నీళ్లు తెప్పించే గౌరవ క్షణంగా నిలిచింది. విద్యార్థుల కళా ప్రదర్శనలు, సంగీత నృత్యాలు వేడుకను మరింత అందంగా మార్చాయి.

ఈ వేడుకలో %ప్రా%2 విద్యార్థులు గౌరవప్రదంగా 1వ తరగతిలోకి, 5వ తరగతి విద్యార్థులు 6వ తరగతిలోకి అడుగుపెట్టడం ప్రత్యేక హర్షణీయమైన విషయం. విద్యార్థులకు గుర్తింపు పత్రాలు, మెమెంటోలు అందజేసి వారి మలుపుతిప్పే విద్యా ప్రయాణాన్ని గుర్తుచేశారు.

**సమారిటన్ స్కూల్ కృతజ్ఞతలు**

సమారిటన్ స్కూల్ తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించిన గౌరవ అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. సమాజానికి ఉత్తమ నాయకులను అందించడమే తమ లక్ష్యమని, విద్యార్థులను సకల రంగాల్లో విజేతలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశమని పునరుద్ఘాటించింది.

**యువ గ్రాడ్యుయేట్లకు శుభాకాంక్షలు!**

ఈ విశిష్టమైన దశను అధిగమించిన యువ గ్రాడ్యుయేట్లకు హృదయపూర్వక అభినందనలు! వారు జీవితంలో నూతన శిఖరాలను అధిరోహించాలి, విజయం వైపు నడవాలి, నైతిక విలువలు, కృషి, మరియు నైపుణ్యాలను అలవరుచుకుని, సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని సమారిటన్ స్కూల్ ఆశిస్తోంది.













## బెట్టింగ్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలి

■ **యువతకు ఇల్లెందు డిఎస్పీ చంద్రభాను విజ్ఞప్తి**

**టేకులపల్లి మార్చి 27 నవభూమి ప్రతినిధి:** ఐపీఎల్ బెట్టింగు, గంజాయి, గుట్కా తదితర మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలుగా మారవద్దని ఇల్లందు డిఎస్పి చంద్రభాను యువతకు విజ్ఞప్తి చేశారు. టేకులపల్లిలోని వాగొడ్డుతండా, బి కాలనీలో బుధవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు స్నిఫర్ డాగ్ సహాయంతో ఇంటింటిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరియైన ధ్రువపత్రాలు లేని 36 మోటార్ సైకిల్ లను సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి యూత్ ను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, ఐపీఎల్ బెట్టింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని, వీటి బారిన పడి అనేకమంది ఆర్థికంగా నష్టపోయారని, అదే క్రమంలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆయన వివరించారు. చెడు వ్యసనాలకు యువకులు ఆకర్షింపబడకూడదని, వారి పైన కుటుంబాలు ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన పేర్కొన్నారు.